లంక కామేశ్వరరావు
సమర్పించు...
శ్రీ శ్రీనివాస వారి...
టైగర్ రాముడు
పూర్ణ
రిలీజ్
దర్శకత్వం:
సి.యస్.రావు
నిర్మాతలు:
వడ్డి శ్రీరాములు - పంతం చిన్నారావు
STUDIO Ketha—

తారాగణం

ఎన్. టి. రామారావు	రాజసులోచన
యస్. వి. రంగారావు	సంధ్య
రేలంగి	గిరిజ
సి. యస్. ఆర్.	హేమలత
లంక సత్యం	బెజవాడ కోటేశ్వరరావు
యస్. వి. జగ్గారావు	కె. యస్. రెడ్డి

శాంత - శశికళ - కృష్ణవేణి

బాలనటులు :

ఎ. నాగరాజు - యస్. హేమంతకుమార్.

కొండా శేషగిరిరావు, శ్రీకాంత్, జగ్గారావు(జూ),
రాఘవరావు, రాజబాబు, యమ్ సుబ్బారావు,
చెరుకుమిల్లి రాజు, విశ్వనాథం, జవ్వాది,
రామారావు, అద్దంకి నరశింగరావు,
బిట్టా వెంకట్రావు, రామచంద్రరావు
తదితరులు

స్టూడియో

మెజస్టిక్ స్టూడియోస్. మద్రాసు 26.

కథాసంగ్రహము

'అమ్మా తోటకూరనాడే ఎందుకు చెప్పలేదే' అనే పిల్లలను తల్లే చెడగొడుతుంది, బాగుచేస్తుంది కూడా. పిల్లలు సన్మార్గులు కావాలంటే కావల్సింది పుట్టుక కాదు పెంపకం. రైలుపట్టాలవంటి తల్లిదండ్రులలో ఏ పట్టా లూసుగైనా, రైలు పడిపోతుంది. టైగర్ రాముడి సంగతే తీసుకోండి. రాముడు బళ్ళోకల్లా మంచిపిల్లవాడు. పంతులు నూరిపోసిన అహింసా, సత్యమూ, మొదలైన గాంధీసూక్తులన్నీ, అక్షరాలా అమలు జరపాలని ప్రయత్నించే కుర్రాడు. వాళ్ళమ్మ రాజమ్మ, బొక్కిందే దక్కుడనే మనిషి. ఒకనాడు రాముడికి బళ్ళో చాకు దొరికింది. రాముడిచ్చేస్తానంటే దాచుకోమని, దొంగతనం నేర్పిందితల్లి. తోటకూరనాడు, దండించబోయే తండ్రిని అదమాయించింది. అతని చిల్లరి దొంగతనాలు మరికొంచం ముదిరి తండ్రి చెవిని బడ్డాయి. తండ్రి శిక్షించబోతే, అడ్డుపడింది. 'రాముడు నీకు తులసి నీళ్ళుకూడా పొయ్యడు. రేపుపోలీసులు చిత్రవధ చేస్తున్నప్పుడు నీవుఅడ్డుపోలేవు. తోటకూరనాడే చెప్పకపోతినే' అని -బాధపడతావని హెచ్చరించాడుతండ్రి. తల్లిఉపేక్షించింది. రాముడు క్రమక్రమంగా,ముదిరి ఘరానా గజదొంగగా తయారైనాడు. అతన్ని టైగర్ రాముడన్నారు. అతన్ని అప్పగించినవారికి ప్రభుత్వం బహుమానం కూడా ప్రకటించింది. రామూ, రామూ అనుకుంటూ దశరథుడిచావుచచ్చాడు, ముసలితండ్రి! తండ్రిని కడసారి చూడటానికైనా రాడాఅని పోలీసులు గస్తీ తిరిగి విఫలులైనారు. అతన్ని పట్టటానికి ప్రత్యేకించి ఒక సి. ఐ. డి. ఆఫీసరును పిలిపించారు: అతను టైగర్ రాముడి కేసులన్నీ బోగట్టాచేసి, అందులో తరుచుకనిపించే చాండ్ అనే వ్యక్తి ఇంటికి వెళ్ళాడు.

చాండ్, రాముని సహకారి. ప్రభాకర్, అతని అసిస్టెంటు ప్రసాదు వెళ్ళేసరికి, రాముడు అతని గురువు అక్కడే ఉన్నారు. మారు వేషాలలో ప్రభాకరుని మాయచేసి వెళ్ళిపోయారు. ప్రభాకర్ చాండ్‌ని అరెస్టుచేసి, ఆమెవల్ల రాముని గుట్టు తెలుసుకుని, అతని గుహ ముట్టడించాడు

గురువు 'నేనే టైగర్ రాముణ్ణ' ని చనిపోయాడు; రాముడు తప్పించుకుని రైలెక్కాడు.

రైల్లో చేసిన ఒకదొంగతనం పరిణామంగా, అతనికి బ్రహ్మమనే వ్యక్తితో పరిచయం గలిగింది. కాలేజీ పిల్లలతో పిక్‌నిక్ వెళ్ళిన రాధను నీటి నుంచి రక్షించి, రాముడు ఆమె నెక్లెస్ కొట్టేసి, బ్రహ్మనికి చూపించాడు. ఆరోజునుంచీ రాముడు, బ్రహ్మం ఏకమై దొంగతనాలు సాగించారు. ఆదొంగనగలతోనే 'బ్రహ్మం బ్రదర్స్' అని పెద్దనగల దుకాణం పెట్టారు.

ఒకనాడు రాధ నగలు కొనడానికివచ్చింది. బ్రహ్మం ఆమె నెక్లెస్సే ఆమెకు చూపించాడు. రాముడెలాగో మాట మళ్ళించి, ఆమెకు మరో నగిచ్చి, డబ్బు వసూలుకై వాళ్ళయింటికివెళ్ళాడు. రాధ ప్రభాకర్ చెల్లెలు. రాముడు విస్తుపోయాడు; కాని ప్రభాకర్ అతనినిగుర్తించలేదు. రాధ అతనిని ప్రేమించింది. బ్రహ్మం ఆలోచించి ఆమెను వల్లో వేసుకోవాలన్నాడు. కాలంకలిసి వచ్చి వరూధిని నాటకం ధర్మమా అని, వారి పరిచయం అతిశయించింది. ప్రభాకర్ వారికి పెళ్ళి చేశాడు. ఒకనాడు హఠాత్తుగా కారు క్రింద పడబోయిన రాజమ్మను, రామురక్షించి 'తల్లి' అని చెప్పకుండా తనదగ్గరే ఉంచుకున్నాడు.

రాధా ప్రణయంలో మోహన్(రాముడు తన పేరు మార్చుకున్నాడు.) దొంగతనాలు మానేశాడు. బ్రహ్మం మళ్ళీ అతన్ని దొంగతనాలకు- పురిగొల్పాడు. రాముడు ఇదే ఆఖరు సారని చెలమయ్యను దోచుకున్నాడు. దారిలో ప్రభాకర్ బావమరిది కనుక ఎలాగో బయటపడ్డాడు. బ్రహ్మం చలమయ్యా నోట్లన్నీ దొంగనోట్లని, మరొక్కసారి దొంగతనం చెయ్యమన్నాడు, రాముడు ఒప్పుకున్నాడు.

ఆనాటి రాత్రి వెళ్ళవద్దని కీడుశంకిస్తూ అపవారించిన రాధ మాటను త్రోసిపుచ్చి, రాముడు దొంగతనానికి వెళ్ళాడు. 'కుక్క' అతని

కోటుగుడ్డచించి వేసింది. సిగరెట్టు కేసులో మారువేషం సామగ్రిచూసి, అనుమానించిన ప్రభాకర్ కోటుగుడ్డ ముక్కతో. తనబావమరిదే, టైగర్ రాముడని గ్రహించాడు. తల్లిఅడ్డుపడింది. రాధ మూర్ఛ పోయింది. రాముడు తప్పించుకుని పారిపోయాడు. దొంగకు పిల్లనిచ్చి నందువల్ల, 'తమ ప్రాణానికే మొప్పు మెచ్చిందని,' నిందించిన వదినగారి నిష్ఠూరాలకు, పురిటి పాపతో రాధ ఇల్లు విడిచి వెళ్ళిపోయింది. రాముడు రాధ కలిశారు. తల్లీ బిడ్డలను వేరుచేయలేక రాముడు వెళ్ళిపోయాడు. ప్రభాకర్ చెల్లెల్ని ఇంటికి రమన్నాడు. ఆమె చేరుకాపురమే ఉంటానంది.

ఐదు సంవత్సరాలు గడిచాయి;ఆలుపిల్లలకోసం రాముడుఇంటికి వచ్చాడు తలుపులు మూసివేసి, రాధ అతన్ని వెళ్ళిపొమ్మంది. అయితే శాశ్వతంగా వెళ్ళిపోతాను. నీమొఖాన కుంకుమ తుడిచివేసుకోమన్నాడు. రాధ రాముని పాదాలు పట్టుకుంది. వాళ్ళబాబు కృష్ణకుకూడా అతను తండ్రి అని చెప్పలేదు. బాపూజీ అన్నది రాధ. రాముడు ఈచీకటి బ్రతుకు భరించలేక భార్యబిడ్డలకోసం పట్టుబడతానన్నాడు. రాధఒప్పుకోలేదు.

ఒకరోజున కృష్ణుడికి జబ్బుచేసి మందులకోసం డబ్బు లేక రాముడు బ్రహ్మాం దగ్గరికి వెళ్ళాడు. వాళ్ళపాత సెక్రటరీ జూలీ డబ్బు ఇవ్వనివ్వక పోతే బలవంతాన డబ్బు తీసుకువచ్చాడు. రాధ ఆడబ్బు మందులు విసిరి కొట్టింది. జూలీ పోలీసులకు రిపోర్టుచేసింది. ప్రసాద్ వచ్చి రాధను అరెస్టు చేశాడని కృష్ణ రామూతో చెప్పాడు. బాబును చంకన వేసుకుని, రామూ బయలు దేరాడు.

రామూ ఏమైనాడు! రాధ గతిఏమైంది! రాముని తల్లి వంటి తల్లికి శిక్ష ఏమిటి? బ్రహ్మాం, చలపయ్య, జూలీల ప్రణయ వృత్తాంతం ఏమిటి!

మిగతాకథ వెండి తెరమీద చూడండి!

పాటలు



1 శ్లోకం పాడినవారు : ఘంటసాల

శ్రీమన్నభీష్ట వరదాఖిల లోక బంధో
శ్రీ శ్రీనివాస జగదేక దయైక సింధో
శ్రీ దేవతా గృహ భుజాంతర దివ్య మూర్తే
శ్రీ వెంకటా చలపతే తవ సుప్రభాతమ్

2 పాట పాడినవారు : ఘంటసాల

శ్లోకం॥ పరిత్రాణాయ సాధూనాం !
వినాశాయ చ దుష్కృతమ్।
ధర్మ సంస్థాప నార్థాయ
సంభ వామి యుగే యుగే!

3 పాట పాడినవారు : మాధవపెద్ది సత్యం అండ్ వైదేహి

మోహిని - భస్మాసుర నృత్యం పాట

మగ : బాలా నువ్వా ఎవ్వరే -
మరుని ములుకోలా నువ్వా ఎవ్వరే!
ఆడ : ఏల నా జోలి నీకేల?
అందాల బాల నవమోహినినే- తామెవ్వరో!
మగ : హరుని కొలిచి - ఇంద్రాదుల గెలచిన
వీరుడ భస్మాసురడను -
నేనే - తరుణి నీవు నాదానివి - రావే
దరియు వేళ నను సిగ్గులు ఏలనే?



బేలా నన్నూ ఏలుకో-మరునిములు
కోలా-నన్ను ఏలుకో!

ఆడ : ఏలెద వానిని ఎవ్వడునన్ను గెలుచునో
- నాట్యాల'

మగ : ఓహో! చాలా!

ఆడ : ఓ! అయితే నన్ను స్పెయిన్ డాన్సులో
నెగ్గు!

మగ : నువ్వు మొగ్గు!

ఆడ : స్పెయిన్ డ్యాన్సులో జయంనీదిలే
చెకోవోయ్ ఆటవిక డాన్సు'

మగ : సైయ్

ఆడ : విదేశీ నాట్యం విజయంనీదే !
స్వదేశీ నాట్యం చేదాం!

మగ : చూద్దాం!

4 పద్యం — పాడినవారు : రాఘవులు

దంపతుల పైన దయబూని దైవ మొసగు
వరమె పుత్రుడు వానిని వంగడంబు
జాతి కొనియాడు రీతిగా సాకజాలు
తల్లి దండ్రులె ధన్యులు ధరణిలోన!

5 పద్యం — పాడినవారు : ఘంటసాల

చందురుని మీరు చలువలు
చిందగ చెలువాలు దాన చెలిమి ఖజానా!
సుందర తారా పరమా
నందమయి-యిదియె నీకు నా నజరానా!!



6 పాట పాడినవారు : ఘంటసాల,
జిక్కి.

మగ : సాకీ॥ ఓ...వయారీ నీపాటే మన
బ్రతుకు బాటా
సయ్యాటే ఝూటా జగాన
దొరికే వరాలమూటా
నీ సోయగాల నటనే మనపాలిటికోట
వలపులు చిలికించవే - మురిపించవే - విరితేనెల తేటా!

ఆడ : ప్రీతిదరిజేరి
ప్రీతి దరిజేరి అలరించనా
గీతి మనసార వినిపించనా
భీతి ఇసుమంత లేదేమిరా ॥చి॥

7 పాట పాడినవారు జానకి వగైరా.

కోరస్ పాట:

నవ భావనలో-చిగురించిన హా
యువజీవనమే హాయి!
ఎటు కేగిన - మధురగీతమే
యుగళ గీతమే!
ఎటు జూచిన - వయసు జంటలే
వలపు పంటలే॥
సొగసైన యీ ప్రకృతి
మనసైన యీ ప్రగతి!
మనదే సకల జగతి!



నవభావనలో - చివురించిన మా
యువ జీవనమే హాయి !
చిరుగాలి వీచి కురులు ఆడగా
చెవి చెంత జేరి - ఎవరో పాడగా
ప్రతిమాలి చెలిమి కోరి - వేడగా!
మైన్ పులకరించి - మది పరవశించి
స్వప్నాల తేలిపోతే—హాయి !
నవభావనలో చివురించిన మా
యువ జీవన మే హాయి!

జవరాలి లేతమనసే - ఊయల !
మదిలోని తీయ తలపే-ఊయల!
భువినుండి దివికిసాగే-ఊయల!
ఉలికించు - ఊహలూరించు సుఖమే
ఊగించు - మది ఊయల

||నవ||

8. పద్యం

పాడినది : ఘంటసాల, జానకి

వరూధిని - ప్రవరాఖ్యుడు (నాటకం)

ప్రవరుడు : తరమే బ్రహ్మకునైన - యీనగ మహత్త్యంబైన - నే నియ్యెడం
గల చోద్యంబులు రేపు గన్గొనియెదన్ - గాకేమి నేడే గదన్
ఆహా! పాద లేపనము కరిగి పోయెనే!
ఎక్కడి అరుణాస్పదము!
ఎక్కడి హిమగిరి!
ఇంక నే నింటికేగుదారి!

వరూధిని పాట:- హిమనగరీ మధుర ఝురీ
అనురాగ రాగ మంజరీ
భాసిల్లునే నవరత్నాలతో



నవశోభాలహరి శీతగిరి
యోగీశునైనా-భోగాల వాంఛ!
రేగించి రాగాలు పాడించె ॥హిమనగరీ॥

ప్రవరుడు పద్యం:-
ఎవ్వతెవీవు భీత హరిణేక్షణ ఒంటి చరించె దోటలే
కివ్వనభూమి భూసురుడనే ప్రవరాఖ్యుడ
త్రోవతప్పితిన్
గ్రొవ్వున ఇన్నగాగ్రమునకున్ జనుదెంచి పురంబు
జేర నింకెవ్విధి గాంతు తెల్పగదవే తెరువెద్ది శుభంబునీకగున్!

వరూధిని పద్యం : ఇంతలు కన్నులుండ తెరువెవ్వరివేడెదు భూసురేంద్ర ఏ
కాంతమునందునున్న జవరాండ్ర నెపంబిడి పల్కరించులా
గింతియెగాక నీ వెఱుగవే మును వచ్చిన త్రోవచొప్పు, నీ
కింత భయంబు లేకడుగ నెల్లిద మైతి,మి మాటలేటికిన్

వచనం : నా పేరు వరూధిని
మా ఇంట్లో ఆతిథ్యము తీసుకొని వెళ్లండి!

ప్రవరుడు : ఆ మాటేచాలు నేను మా ఊరు వెళ్లాలి!

వరూధిని పద్యం : ఎక్కడి యూరు కాల్ నిలువకింటికి బోయెదనంచు,
బల్కెదీ వక్కట!
నిక్కము దాపనేల ధరణీసురనందన నీ పయిన్
జిక్కెనామనంబు!

పాట : విరిపొదరిళ్ల బిగికౌగిళ్ల తేలి ఏలుతావో!
వియోగాల ముంచి పోదువో!

ప్రవరుడు : వ్రతులై మెలిగే వారిని నీవిట కోర న్యాయమా నా!
దురాచారా భీతి లేదో కో!

వరూధిని : యాగము యోగము మాకౌగిలిలో - భోగము కోరే కాదా!

ప్రవరుడు : భామరో కామికి స్వర్గమ్మదియే - బ్రహ్మజ్ఞానికి కాదుగా!



వరూధిని : ప్రాచనువులలో పాశమేగా
ఆనందో బ్రహ్మ ఎఱుగవకో!

ప్రవరుడు : మేనులు మరిచే తుచ్ఛ సుఖాలు
పరమానందము కాదుగా!

వరూధిని : విరి పొదరిళ్ల బిగికౌగిళ్ల తేలి
ఏలుతావో
వియోగాల ముంచి పోదువో!

9 పాట　　　　పాడినవారు : ఘంటసాల, జానకి.

ఆడ : ఉలకక పలకక ఉన్నతీరే తెలియనీక
మనసు దోచినవారే- పగటి దొంగలు కారా!

మగ : ఉరుకుతూ కులుకుతూ- చేతికంది దొరకక
పారిపోయేవారే- పగటి దొంగలు కారా!

ఆడ : దారిగాచి వీలుజూచి- కొంగు లాగేవారో!

మగ : ఆశజూపి మనసురేపి- మాయచేసే వారో!

ఆడ : తెరచాటు అలవాటు పరిపాటిగా　　　　|ఉ|

మగ : కనులు పిలిచి కబురులాడి కలత రేపే వారో

ఆడ : తోడులేని ఆడవారి ఉడికిలించేవారో!

మగ : నవ్వించి కవ్వించి ఊరించుచు　　　　|ఉ|

10. పాట　　　　పాడినవారు : ఘంటసాల,
జమునారాణి

ఆడ : హోయి హోయి హోయి!
తీయని వెన్నె రేయి!
ఆడే వేళే ఇదోయ్ -
పాడేరోజే ఇదోయ్　　　　|హోయి|



తికమక యెందులకోయ్
చక చక నాట్యం చెయ్
ఒళ్ళు తెలియకే ఆడితే
ఆడిందంతా డ్యాన్సే నోయ్ ॥హాయి॥
మగ : అశ్శరభ శరభ ఆరెల్ల భీర
అశ్శరభ శరభ - ఆరెల్ల భీర
ఆడ : ఆడేయ్ రాక్ ఎన్ రోల్
లేదోయ్ -దీనికి రూల్ !
అన్ని మరచుటే దీనిగోల్!
అనుభవమైతే వండరఫుల్
మగ : రంగు రంగుల కీలుబొమ్మా -రావే
రంగమెల్లి పోదామే- నారాయణమ్మా ॥రంగ॥
ఓ నారాయణమ్మా -ఓ నారాయణమ్మా !

11. పాట పాడినవారు : శ్రీమతి లీల

ఎన్ని దినాలకు వింటినిరా
కన్నా కమ్మని నీపాటా!
కన్నీటి గాలివాన వెలసెనురా
కలత మబ్బులన్ని తొలగెనురా
మనసగు నీమురళీ గీతి
మదివికసించే రీతీ ॥ఎన్ని॥

ముగనాలినోము పండే సమయమిదే
ఆనందాల తేలే -తరుణమిదే!
ఈమహిలో -లేనే లేర
మము ఎడబాపే వారే ॥ఎన్ని॥

12. పాట పాడినది : ఘంటసాల, జమునారాణి.

కామిడీ డ్యూయెట్ : చంద్రలోక యాత్ర పాట.

మగ : చందమామ లోకంలో -సరదా చేదామే
అందాల జూలీ-మనదే జాలీ ||చం||
ఇలలేని భోగాల -మనకేలా ఈ గోలా ||
నినువీడి మనజాల -నీవెంట రాజాల ||
లెక్క లేని వింతలూ -చక్కిలి గింతలూ ||
అక్కడే ఉన్నాయంటూ -ఎక్కో ఎక్కో రాకెట్టూ ||
ఆడ : గాలో గాలి - ఈదర గాలి
పోతోంది నా ప్రాణి తేలి
ఈనాటితో నేను ఖాళీ ||గాలో||
మగ : జూలీ జూలీ కొంచెం తాళాలి
మన మెంతో దూరం సాగాలి ||
చోద్యాలు యెన్నో చూడాలి ||గాలో||
మగ1 : పాస్‌పోర్టు మీపాస్‌పోర్టు యేదేది-?
మగ2 : యేదేది-?
ఆడ : లేదే-?
మగ1 : పాస్‌పోర్టు మీ పాసుపోర్టు యేదేది-?
మగ2 : ఎందుకూ-?
ఇద్దరు : ప్రేమ జీవులం - పాసుపోర్టులూ - మాకెందుకూ-మీకెందుకూ !
గేసో -గేసో ! - క్లోజు -క్లోజు||

13. పాట పాడినది : ఘంటసాల.

ఆశా దురాశా వినాశానికే
ఏల ప్రయాస వృథా యాతనే!

నిరంతరం ధనమ్మని జపింతురే జనం!
విరామమే ఎఱుంగక- గడింతురే ధనం!
సమాధియౌ దినాన- ఈసిరి ప్రయోజనం?
తృణమ్మయిన- నీ వెంట రాదోయి

ఆశా దురాశ- వినాశానికే
ఏల ప్రయాస వృధా యాతనే!

చీకటిలో జనుల కనులు మాయగలవుగానీ
నీటికాటో దాగుకొని బయటపడినగానీ
సర్వసాక్షి సన్నిధి నీసమాధాన మేమి?
గర్వపడకు నేరానికి- శిక్షతప్పదోయి!

ఆశా దురాశా వినాశానికే
ఏల ప్రయాస- వృధాయాతనే!

తల్లీ బిడ్డల వేరుచేసే కిరాతకుడా
నువ్వు సాధించే ఘనకార్య మేముందిరా
గుణంలేని తండ్రికీ నీడైనా
మననీయదురా సుతుని సుఖానా
మార్చుకో నీమతం మార్చుకోరా!
మమత మానవత్వం నేర్చుకోరా!
నీ బిడ్డకు నీ బాధ్యత నెరవేర్చుకోరా!
నీతిగా నీబ్రతుకు కడతేర్చు కోరా!

ఆశా దురాశా వినాశానికే
ఏల ప్రయాస వృధాయాతనే

కాజేసి పరులసొమ్ము కనలేవు హాయి
కలదోయి ధర్మమందె- నిజమైన హాయి!
చేయుమా ధర్మము- దానమే పెన్నిధానము -నీదానమే పెన్నిధానము
వేధించి పరులను- కనలేని! సౌఖ్యము



సాధించు మానవ సేవలో
విలపించువారి కన్నీరు తుడిచిన
వెలిగేను శాంతి నీలో!
పశ్చాత్తాపం- కన్నీరే నీపాపానికి
పరిహారము
ఇది నీ జీవిత పరమావధికి-
సూటిగ బోయే మార్గము
సాగుమా ముందు సాగుమా
ఫలమేమి నేడిలా తలబాదుకొని
విలపించీ
పిల్లల జీవన లత దిద్దే తోటమాలి తల్లే!
చిన్ననాడు చెడుత్రోవల పెంచిన జీవితమింతేలే
కన్నకడుపు చెరుపై - ఇల్లాలికి దూరమై!
లోకానికి భారమై! చెరలో నశించుటకేలే
వలదురా యీ ఘోర దండన ఏతల్లికైనా!
ఆశా దురాశా వినాశానికే
ఏల ప్రయాసా వృధా యాతనే

14 పాట

పాహి దయానిధే - పరమ కృపానిధే
పాపిని దయచూడరా దేవా
ప్రజలందరకు ప్రభల శత్రువై
ఆలు పిల్లలకు ఆరని వగయై
అన్నదమ్ము నీవని తిరిగే వానికి
ఎన్నటికీ శాంతి లేదా
పుణ్యతీర్థముల స్నానములాడి
పుణ్యాలు లెన్నో చేసినగానీ
పావనమగు నీ సన్నిధినైనా - జీవికి శాంతియు లేదా

టెక్నీషియనులు

మాటలు, పాటలు	...	సముద్రాల జూనియర్
సంగీతం	...	ఘంటసాల
కెమెరా	...	ఎ. షన్ముగం & జాగీర్దార్
సౌండ్	...	టి. యస్. రంగస్వామి
ఆర్టు	...	గొడ్ గాంకర్
మేకప్	...	నాగేశ్వరరావు, పీతాంబరం ధనకోటి, భద్రయ్య.
నృత్యములు	...	పసుమర్తి కృష్ణమూర్తి ఛోప్రా, ఈశ్వరలాల్.
ఎడిటింగ్	...	T. R. శ్రీనివాసులు.
అసిస్టెంటు	....	P. H. వెంకటేశ్వరరావు
ప్రొడక్షన్	...	E. Ch. సూర్యనారాయణమూర్తి M. Y. నారాయణమూర్తి
పబ్లిసిటీ	...	T. V.S. ప్రసాద్.
జ్యూయలరీ సప్లయిడ్	...	లక్ష్మి జ్యూయలరీమార్టు
అసోసియేట్ డైరెక్టర్	...	ఆదుర్తి నరశింహామూర్తి
అసిస్టెంటు	...	యస్. కృష్ణమోహనరావు

నిర్మాతలు:

వడ్డి శ్రీరాములు

పంతం చిన్నారావు

దర్శకత్వం:

సి. యస్. రావు

సమర్పణ

శ్రీ లంక కామేశ్వరరావు